జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం, ఏప్రిల్ 5 2024 పేజీలు : 06



## ఫైర్ సేఫ్టీ తనిఖీలు తప్పనిసరి

- జనావాసాల మధ్య ఉన్న అపార్ట్మెంట్ గోడౌన్లు, స్టోర్స్, ఇతర కమర్షియల్స్‌పై తరచుగా అధికారులు తనిఖీలు నిర్వహించాలి:
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

2లో..

# వలస పోలేక... పల్లెలో బ్రతకలేక!

- కనుమరుగవుతున్న కులవృత్తులు..
- దరిద్రాన్ని చవి చూస్తున్న వృత్తిదారులు..
- విజ్ఞానం పోకడలో కొట్టుమిట్టాడుతున్న జనాలు..
- ఎక్కడ చూసినా రెడీమేడ్స్ ప్రభావం..



కరీంనగర్, ప్రజా జ్యోతి బ్యూరో: అంతా గందరగోళంతో నడుస్తున్న నేటి విజ్ఞాన సమాజంలో కొట్టుమిట్టాడుతున్న జనాలు కొన్ని సంప్రదాయాలను పక్కన పెట్టేస్తున్నారు. అందులో ముఖ్యంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన కులవృత్తులు రోజురోజుకు కనుమరుగవుతున్న వైనం. తాతల నుండి వస్తున్న కులవృత్తులో మానుకోలేక ఎటు వెళ్లలేక కొందరి జీవనం అగమ్యగోచరంగా తయారైంది. "కులవృత్తికి సాటి రాదు గువ్వల చెన్న" అనే ఒకప్పుడు సామెత ఉండేది ప్రస్తుతం ఆ సామెతలకు అర్థాలే మారిపోయాయి నమ్ముకుంటే పట్టెడు అన్నం కూడా దొరకదన్న నగ్నసత్యం తీయించుకోలేక భార్య పిల్లలతో వలస పోలేక పల్లెల్లో బ్రతక లేక కుమ్మరి, కమ్మరి, మేదరి, రజక, పద్మశాలి, ఎరుకలి తదితర వృత్తులకు చెందినవారు నేడు కటిక దరిద్రాన్ని చవిచూస్తున్నారు.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కులవృత్తులు కాస్త విజ్ఞాన పకోడాలతో కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నది పెద్దలు చెప్తున్నా మాట. కూటికోసం కోటి విద్యలు అన్నట్లు కడుపు నింపుకోవడానికి నేటి కాలం పుష్కలమైన మార్గాలు ఉన్నాయి. అయితే కులవృత్తులు చెందిన కుటుంబాలు రెక్కలు ముక్కలు చేసి కష్టపడిన పిడికెడు అన్నం దొరకడం లేదు. జిల్లా నలుమూలల ఈ కుల వృత్తులు ఇప్పటికే వంశపారపారంగా వృత్తుల్లో కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అవసరాలకు దృష్ట్యా వృత్తిని వదులుకోలేక ఈ వృత్తిపై ఆధారపడి మిగతా 2లో..

## కనీస మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు

- హమాలీల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి..
- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మానకొండూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో : ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకే నిర్వాహకులు, అధికారులు వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అంతకంటే తక్కువ ధరకు కొనుగోలు చేయవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ది హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ (హాకా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు మిగతా 2లో..

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం

- జర్నలిస్టుల స్థలాన్ని వదలని కబ్జాదారులు.
- కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- అధికారులకు ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు.



జమ్మికుంట, ఏప్రిల్ 4 (జమ్మికుంట): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో గల సర్వేనెంబర్ 887లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఎలాంటి మిగతా 2లో..

## రాబోయే మూడు నెలలకు నీటి సరఫరా అంచనాలు సిద్ధం చేయాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -04: రాబోయే 3 నెలల పాటు హెచ్.ఎం.డబ్ల్యూ. ఎస్. నీటి సరఫరా అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంతర్గాం మండలంలోని ముర్మురులో ఉన్న 160 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, నీటి శుద్ధి తీరు, తదితర అంశాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ముర్మురులో ఉన్న హెచ్.ఎం. డబ్ల్యూ.ఎస్ ఇంటెక్ వెల్ ను కలెక్టర్ సందర్శించారు. గోదావరి నుంచి నీటి డ్రాయింగ్ పాయింట్ పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో మిగతా 2లో..

# వలస పోలేక... పల్లెలో బ్రతకలేక!

మొదటిపేజీ తరువాయి..

జీవన సాగిస్తున్నారు నాటు బళ్ళు తయారు చేసి వడ్రంగులు పరిస్థితి దయనీయంగా మారింది. బండ్ల చక్రాలు ఎన్ని చేసినా తమ బతుకు చక్రాల ముందుకు నడవక జీవితాన్ని దారిద్రంతో గడుపుతున్నామని అంటున్నారు. వీరిలో కొంతమంది మాత్రమే నాటు బళ్ళు తయారీలో నైపుణ్యం ఉన్నవారే వీరు రెక్కలు ముక్కలు చేసుకున్నా పూట గడపడం కష్టం కష్టతరం అవుతుంది. వీరు నాటు బళ్ళు నాగళ్ళు తదితర వస్తువులు తయారు చేస్తూ వ్యవసాయానికి పనికివచ్చే పరికరాలు తయారు చేస్తున్నారు. నాటుగొల్ల టయానికి ఐదు నెలల సమయం ఉంటుందని మిగిలిన సమయంలో వ్యవసాయ కూలీలుగా వెళ్లి జీవన సాగిస్తున్నామని తెలిపారు. మరికొంతమంది భవన నిర్మాణం కర్ర పనికి వెళుతున్న బోర్వులు పొరలు కొడవళ్ళు వంటి వస్తువులు తయారు చేస్తున్నారు. చేసిన తర్వాత వాటిని వలస సంతల్లో అమ్ముతున్నారు. ఎన్ని కుండాలు అమ్మిన తమకు తగ్గ కూలి లభించడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఎన్ని గంపలు చేసినా గిట్టుబాటు ధర రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లోనికి గ్రామాల్లో ఈ కులవృత్తులు చేసుకునే జీవన యానం చేస్తున్న నాయి బ్రాహ్మణుల తో పాటు పలు కులవృత్తులు కనుమరుగు అయ్యేట్లు కనపడుతున్నాయి. ప్రస్తుతం ఎంత విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న పూర్వకాలం నుండి వస్తున్న కులవృత్తులు ఇలా కనుమరుగవుతున్నాయి. బాధాకరమని పెద్దలు పాతతరంవారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కుల వృత్తులకు మళ్ళీ ప్రజల్లో ఆదరణ లభించే చర్యలు చేపట్టాలని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ప్రభుత్వం రుణం సంవత్సరానికి ఎంతో కొంత ఇస్తున్నప్పటికీ అవి సరిపోవటం లేదని బ్యాంకులోని రుణాలు ఇప్పించాలని ఆ కుల వృత్తుల అంటున్నారు.

# కనీస మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు



మొదటిపేజీ తరువాయి..

కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వము ఏ గ్రేడ్ రకం క్వింటాల్ ధాన్యానికి రూ. 2203, సాధారణ రకం ధాన్యానికి రూ. 2183 ధర నిర్ణయించిందని తెలిపారు. ఈ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించా లని, తద్వారా కనీస మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. రైతులు మధ్యవర్తుల దోపిడీకి గురి కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో హమాలీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనిచేయాలని తెలిపారు. వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను వారికి అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. వరి ధాన్యానికి తేమ 17 శాతం వచ్చేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, సివిల్ సప్లై డీఎం రజినీకాంత్, డీసీఎస్ఓ గౌరీ శంకర్, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో నర్సయ్య, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హాకా ప్రతినిధి లక్ష్మణ్, పలువురు అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ తనిఖీలు తప్పనిసరి




పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 4: రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి) అధ్యక్షతన రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని ఫైర్ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్ వివిధ పరిశ్రమల ఫైర్ సేఫ్టీ అధికారులతో ఏదైనా అగ్ని ప్రమాదం జరగకుండా చూసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో ఉన్నటువంటి ఫైర్ స్టేషన్స్ సిబ్బంది వివరాలు, ప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు గురించి అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా అగ్ని ప్రమాదం గురించి సమాచారం తెలిసిన వెంటనే పరిధితో సంబంధం లేకుండా దగ్గర్లో ఉన్న ఫైర్ స్టేషన్ సిబ్బంది అధికారులు స్పందించాలి. ప్రమాదం జరిగిన దగ్గర్లో ఉన్న వాటర్ సోర్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రమాదం జరిగిన ప్రదేశం యొక్క భౌతిక పరిస్థితులు తెలుసుకొని దానికి అనుకూలంగా సిద్ధం కావాలి అని సీపీ సూచించారు. భారీ, ఎత్తయిన భవనాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, హాస్పిటల్, పాఠశాలలు, అపార్ట్‌మెంట్లలో అగ్నిమాపక తనిఖీలు చేయాలనీ, మున్సిపల్, పోలీస్, ఫైర్, తదితర శాఖల అధికారులు సమయన్వంతో పనిచేస్తూ.. నిర్ణీత కాలంలో తనిఖీలు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా హాస్పిటల్, పాఠశాల భవనాలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ గోదాములు, వాణిజ్య భవనాలు, ఎత్తయిన అపార్టుమెంట్లలో తప్పని సరిగా తనిఖీలు చేపట్టాలని చెప్పారు. ప్రతి అపార్ట్మెంట్లో మరియు షాపులలో, ఇండ్లలో ఉన్న స్థలాలకు అనుగుణంగా ఫైర్ రెసిస్టెన్స్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలకు భద్రత కల్పించడమే తమకు అత్యంత ముఖ్యమైన అంశమని, అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ తనిఖీల్లో సహకరించని, నిబంధనలు పాటించని వ్యాపార, వాణిజ్య సంస్థలపై ప్రత్యేక చర్యలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు సిపి అన్నారు. కాంప్లెక్స్ భవనాల్లో సామర్థ్యానికి మించి వస్తువుల నిల్వ వల్ల అగ్ని ప్రమాదాల పెరిగే అవకాశం ఎక్కువ అన్నారు. కొన్ని భవనాల్లో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలో షాపులు, ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, ప్రమాదకరమైన వస్తువులు నిల్వ చేస్తున్నారని కావున తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని సిపి అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో వేడి వలన మరియు నాణ్యతలేని వైర్స్ వాడడం వలన షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అన్నారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో అప్రమత్తంగా ఉండి ప్రజల భద్రతకు కలిసి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల జిల్లా ఫైర్ ఆఫీసర్ అజయ్ కుమార్, మంచిర్యాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ దేవేందర్, బెల్లంపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్, ఎస్టిటిపి జైపూర్ సేఫ్టీ ఆఫీసర్ సురేష్,రమేష్ కుమార్, శ్రవణ్ కుమార్, పెద్దపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, మంతిని ఫైర్ స్టేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ సదానందం, గోదావరిఖని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ సేఫ్టీ ఆఫీసర్ మల్లికార్జున్, బసంత్ నగర్ హెచ్ ఆర్ మేనేజర్ శ్యాంసుందర్, ఎన్టిపిసి సీనియర్ మేనేజర్ ఆదేష్ పాండే, ఎన్టిపిసి సేఫ్టీ ఆఫీసర్ ఏవియన్ రెడ్డి, ఆర్ ఎఫ్ సి ఎల్ సేఫ్టీ ఇంచార్జ్ సత్యనారాయణ, ఆర్ ఎఫ్ సి ఎల్ సేఫ్టీ ఆఫీసర్ గోపాల్ కుమార్, సింగరేణి రెస్కి ఆఫీసర్ డిజిఎం బింగి మాధవరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కుమార్ రమేష్ బాబులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

అనుమతులు లేకుండా మాచనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమ నిర్మాణం చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని మారుతీ నగర్ సర్వే నెంబర్ 887 లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని మూడు రోజుల వ్యవధి లోనే నిర్మాణం చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సర్వేనెంబర్ 887లో గత ఉప ఎన్నికల సమయంలో 30 మంది జర్నలిస్టులకు నివేషణ స్థలాల కొరకు జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరగా స్పందించిన అప్పటి ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పటి ప్రభుత్వం కేటాయించింది. అర్హులైన జర్నలిస్టులకు అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హయాంలో హుజురాబాద్ ఆర్డీవో రాజారెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట ఎమ్మార్వో రజిని రెడ్డి జర్నలిస్టులకు పట్టాలు పంపిణీ చేశారు. జర్నలిస్టులకు కేటాయించిన స్థలం పక్కనే ఉన్న దారిని ఆక్రమించుకొని మండలంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేపట్టి ఇదేమని ప్రశ్నించిన జర్నలిస్టుల నే ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ దురుసుగా ప్రవర్తించడంతో జర్నలిస్టులు గురువారం కబ్జా చేసిన భూమిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ జమ్మికుం ఇన్చార్జి తహసిల్దార్ శ్రీనివాస్ పట్టణ సీఐ వరగంటి రవి కి ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులకు హామీ ఇవ్వడం జరిగిందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్ధంగా సేవ చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన నివేషణ స్థలాన్ని కూడా ఆక్రమించుకొని వారిని బెదిరించడం విడ్డూరంగా ఉందని ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం వార్తలు రాసే జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కూడా కబ్జా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి చేయగా వారు స్పందించారని వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇల్లందకుంట మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమన్న గౌడ్, బాలరాజ్ గౌడ్, పరశురాం గౌడ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అయిత రాధాకృష్ణ, సీనియర్ పాత్రికేయులు దేవునూరి శ్రీనివాస్, కుష్ కుమార్, ఎండి రజాక్, కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం

**రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి**

సిరిసిల్ల, ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఎలాగందుల బిక్షపతి మాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని అన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు భయపడి తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు. దళితుల్లో 20 శాతం ఉన్న మాలలకు రెండు సీట్లు కేటాయించి, ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75 శాతం గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఐదు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశాడని అన్నారు. మాదిగల మద్దతుతోనే తాను ఈ స్థాయికి ఎదిగిన అని, సొంత కులం తనని పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం ప్రతి ఎదుగుదలలో తన వెన్నంట ఉన్నరని అన్నారు. అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీల న్నీటిని భూస్థాపితం చేశామని, కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు. ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ సీనయర్ నాయకులు అవునూరి ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్లా జిల్లా కో కన్వీనర్ నేరెళ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ ఎల్లారెడ్డిపేట మండల కన్వీనర్ ఆకారం రాజు, ఎమ్మార్పీఎస్ ఇల్లంతకుంట మండల కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్, రుద్రంగి మండల కన్వీనర్ బడుగు సంజీవ్, కో కన్వీనర్ దయ్యాల నారాయణ, చెందుర్తి మండల నాయకులు తుంటి వెంకటి, అర్జున్ ఆకారం దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మూడు నెలలకు నీటి సరఫరా అంచనాలు సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న నీరు, ప్రతి రోజూ ఎంత సరఫరా చేస్తున్నాం వంటి పలు అంశాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ ఇంటెక్ వెల్, మూర్మురు 160 ఎం.ఎల్.డి నుంచి హైదరాబాద్ త్రాగునీటి అవసరాలకు, పెద్దపల్లి జిల్లా త్రాగునీటి అవసరాలకు, ఆర్.ఎఫ్.సి.ఎల్ పరిశ్రమ అవసరాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని, త్రాగునీటి అవసరాలకు, పారిశ్రామిక అవసరాలకు ఎటువంటి నీటి కొరత రాకుండా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. నీటి సరఫరా విడుదల ప్రణాళిక రూపకల్పన కోసం రెండు రోజులలో సంయుక్త సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సదరు సమావేశానికి రాబోయే మూడు నెలల పాటు నీటి సరఫరా చేయడానికి కావాల్సిన ప్రతిపాదనలు, అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, సంపూర్ణ వివరాలతో హాజరు కావాలని కలెక్టర్ సంబంధిత అధి



కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం డబ్ల్యూ.ఎస్. డీజిఎం రామకృష్ణ, ముర్మూర్ వాటర్ ప్లాంట్ మేనేజర్ సతీష్, ఎరువుల కర్మాగారం ప్రొడక్షన్ డి.జి.ఎం షా, సీనియర్ మేనేజర్ అమోల్ సోనారే, డిఈ, ఎస్.వై.పి కీర్తి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏ.ఈ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### ప్రవేట్ కార్పొరేట్ కళాశాలల గుర్తింపు
## రద్దు చేయాలి డీఈవో కి వినతి

ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో : ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేటు,కార్పొరేట్ కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి బామండ్ల నందు డీఈవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ నగర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రవేటు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ర్యాంకులే లక్ష్యంగా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఇంటర్మీడియట్ అధికారులు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వేసవి దృష్టా సెలవులను ప్రకటించినప్పటికీ కళాశాల యాజమాన్యం మాత్రం లాభార్జనే – ద్యేయంగా విద్యార్థులను ఒత్తిడి గురిచేస్తూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరులకు క్లాసులు నిర్వహిస్తున్నారు. ర్యాంకులే లక్ష్యంగా నాడుస్తున్న కార్పొరేట్ (నారాయణ, శ్రీచైతన్య వంటి కళాశాలలపైన చర్చలు తీసుకోవాలి. వాటి గుర్తింపును రద్దు చేయాలి. రాబోయ సంవత్సరానికిగాను ముందస్తు అడ్మిషన్లు పేరిట వేలు,లక్షలు ఫీజులు వసులు చేస్తూ ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయన్నారు. ఈ సమస్యల పట్ల స్పందించి తగిన చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ నాగరాజు ,నగర ఉపాధ్యక్షులు సాయి కృష్ణ ,నగర సంయుక్త కార్యదర్శి వంశీ ,అభిరామ్ నాగరాజు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో ప్రతిభ వెలికి
## తీసేందుకే క్విజ్ పోటీలు

కథలాపూర్, ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి): విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు తోడ్పడుతాయనీ కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, ఎం.ఈ.ఓ ఆనందరావు పేర్కొన్నారు. గురువారం భూషణ్రావుపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కథలాపూర్ కాంప్లెక్స్ లెవల్ క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి ఉట్పల్లి ఎంపీపీఎస్ పాఠశాల, ద్వితీయ బహుమతి పోసానిపేట ఎంపియుపిఎస్ పాఠశాల, తృతీయ బహుమతి దుంపేట ఎంపియుపిఎస్ పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, మండల విద్యాధికారి ఆనంద్ రావు, ఏ.ఎం.ఓ రాజేష్, నోడల్ అధికారి శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేసి ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను ఏయే స్థాయిలో ఉన్నాయో అంచనా వేసేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడుతాయన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు గెలుపొందిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని జవిడి సంతోష్ రెడ్డి, ముష్కు శ్రీనివాస్ రెడ్డి అందించారు. కార్యక్రమములో జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, రవి, కిషన్ రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విష్ణు, శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్వర్, కృష్ణారావు, రవి, రాజశేఖర్, సాయిదివ్య, నాగరాణి, అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసంలో పేదలకు సామగ్రి పంపిణీ

**పేదలకు ఆసరాగా హిరా**
**ఫౌండేషన్ కరీంనగర్ సేవలు**
**గ్రామాల్లో మసీదుల నిర్మాణం,**
**మౌలిక వసతుల కల్పన**
**పేద విద్యార్థులకు విద్యాభ్యాసం, ఉచిత వసతి**
**చైర్మన్ షేక్ అబూబకర్ ఖాలీద్ తోపాటు**
**పలువురు దాతల ఆర్థిక మద్దతు**
**హిరా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి**
**మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్ వెల్లడి**

కరీంనగర్, ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి: పేదలకు ఆర్థిక చేయూతనం దిస్తూ, వారి ముఖాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తోంది హిరా ఫౌండేషన్ కరీంనగర్.. ముస్లింలు అత్యంత పర్వదినంగా భావించే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆ నెలంతా పండగలా భావిస్తారు. కానీ తామున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కరోజు పండుగ జరుపుకోవడమే కష్టంగా భావించే పేద వర్గాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యావసర వస్తువులను అందించి వారి ముఖాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ సంస్థ... ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాల్లోని పేద కుటుంబాలకు ఆసరగా నిలుస్తూ గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు, ఇప్పటికే ఉన్న మసీదుల్లో మంచినీరు తదితర మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందిస్తోంది. సంస్థ స్థాపించిన 18 సంవత్సరాలుగా హిరా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు, ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబూ బకర్ ఖాలీద్ తో పాటు పలువురు దాతలు ఆర్థిక సాయం అందిస్తూ తోడ్పాటు నందిస్తున్నట్లు ట్రస్టీ ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ తెలిపారు.




**రంజాన్ మాసంలో**

నిరు పేదలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో పేద కుటుంబాల వారికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. 2005లో సంస్థ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు గత 18 సంవత్సరాల్లో ఏటా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 2 వేల కుటుంబాలకు చేయూ తనందిస్తున్నారు.

**మస్జిద్లలో మౌలిక వసతుల కల్పన**

ప్రతి రంజాన్ మాసం పురస్కరంచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. మసీదులే లేని గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పనిచేసే ఇమామ్లకు వేతనాలందిస్తున్నారు.

**వింతంతు, దివ్యాంగులకు పింఛన్లు**

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద వర్గాలకు చెందిన వితంతువులు, దివ్యాంగులతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి నెల, నెలా కొంత మొత్తాన్ని వారికి పింఛన్లుగా అందించి వారికి ఆర్థిక చేయూత నందిస్తూ అండగా నిలుస్తున్నారు.

**ఉచిత విద్య, వసతి**

గ్రామీణ ప్రాంతా ల్లో నివసించే పేద కుటుంబాలకు చెందిన బాలబాలికలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుం బాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య నందిస్తు న్నారు. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి యువతకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పిస్తున్నారు. బాలబాలికలకు విద్యతో పాటు అవసరమైన వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నారు.

**జకాత్ ద్వారా ఆర్థిక వెసులుబాటు**

రంజాన్ సందర్భంగా సంపన్న కుటుంబాల వారు జకాత్ పాటిస్తారు. జకాత్ అంటే తాము సంపాదించిన దాంట్లో రెం డున్నర శాతం పేద వర్గాలకు ఖర్చు చేయాలి. ఇలా జకాత్ ద్వారా ఏటా సంస్థకు కొంత నిధులు వస్తాయని, హిరా సంస్థ చైర్మన్ సహా పలువురు దాతలు సంస్థ నిర్వహణకు ఇతోధికంగా ఆర్థిక సాయం అందిస్తున్నారని మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ తెలిపారు.

**ఉచితంగా అన్నదాన కార్యక్రమం**

అంతేకాకుండా ప్రతీ సోమ, గురువారాల్లో నగరంలోని మాతాశిశుసంక్షేమ ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణుల కోసం సహాయంగా వచ్చే సుమారు 300 మంది కుటుంబసభ్యులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుస్తారు.

# "ఆపరేషన్ గరుడ" ప్రారంభం

**డ్రోన్ లతో పట్టణం లో పెట్రోలింగ్..**

పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 3: పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రోజున రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., "ఆపరేషన్ గరుడ" పేరుతో డ్రోన్ పెట్రోలింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ... అసాంఘీక శక్తుల నిర్మూలనకు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, లా అండ్ ఆర్డర్ దృష్ట్యా పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెట్టమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలియజేశారు. సిపి రామగుండంలో చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారి పెద్దపల్లి పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చినప్పుడు సిబ్బంది వివిధ డ్యూటీ లో ఉండి కొన్ని సందర్బలలో ప్రత్యేక నిఘా ఉంచడం ఇబ్బంది ఉంటుంది కనుక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలిసింగ్ కి సహాయం పొందేవిధంగా డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే చేయాలనే ఉద్దేశ్యంతో "ఆపరేషన్ గరుడ" కార్యక్ర మం అనుకోవడం జరిగింది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక పట్టణం ను పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయడం తక్కువ సమయంలో డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుంది. ఎవరైనా గొడవలకు పాల్పడిన, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వీడియోలు, ఫోటోల ఆధారాలతో వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండెదుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్లతో పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేక నిఘా ఉంటుందని భవిష్యత్తు లో కమిషనరేట్ వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు.ప్రజల భద్రత, నేరాల నియంత్రణ లో భాగంగా పోలీస్ వారికీ తమ వంతు సహాయం గా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ చెగొండ వెంకటేష్ గారు ఆపరేషన్ గరుడ కోసం ఉపయోగించే డ్రోన్ కోసం ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగింది. వారిని సీపీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసిపి కృష్ణ , సీఐ కృష్ణ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ లు లక్ష్మణ్‌రావు, మల్లేష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.






# జమ్మికుంట వర్తక సంఘ భవన అభివృద్ధి పనులకు శ్రీకారం

**త్వరలో ఏసీ కళ్యాణ మండపం అందుబాటులోకి**
**భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు అయిత మహేష్**

జమ్మికుంట, ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణ వర్తక సంఘం నూతన కళ్యాణమండపం నిర్మాణం కొరకు గురువారం నిర్మాణ కమిటీ అధ్యక్షులు అయితా మహేష్ సీనియర్ సభ్యులు పాపయ్య ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన వర్తక సంఘం కళ్యాణ మండపం గత కొన్ని నెలలుగా మూతపడి ఉండగా సభ్యులందరూ నిర్ణయించుకుని నూతన ఏసీ కళ్యాణ మండపం నిర్మాణం కొరకు పాత భవనాన్ని మార్పులు చేర్పులు చేస్తూ కొత్త ఏసి కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని దీనికి ప్రతి ఒక్క సభ్యులు సహకరించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వర్తక సంఘ భవనానికి కొత్త రూపం తీసుకురాబోతున్నామని ఇది పట్టణ వైశ్యుల కోరిక అని త్వరలోనే అందరికీ అందుబాటులోకి ఆధునిక హంగులతో నిర్మాణాన్ని చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిత మహేష్, సీనియర్ సభ్యులు కొండ్లె పాపయ్య, అయిత ఓంకారం,రావికంటి నీలకంఠం,ప్రధాన కార్యదర్శి రావికంటి రాజు కుమార్, రావికంటి రవీందర్, కోశాధికారి గంగిశెట్టి శివశంకర్, సీనియర్ సభ్యులు దేవా లక్ష్మీనారాయణ, అనంతుల రమేష్, గౌరిశెట్టి యుగేందర్, గౌరిశెట్టి రమేష్, మంచాల లింగమూర్తి, రావికంటి రవీందర్, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కొండ్లె నగేష్,గంగిశెట్టి హరి శంకర్, అయిత రమేష్, యాంసాని సంపత్ కుమార్, చందా శ్రీనివాస్,కాసం శ్రావణ్ కుమార్, సంఘ సభ్యులు ఐతు గంగాధర్, సూధం శివ, సంకీస గోపి, సూధం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# జగ్గయ్యపల్లిలో చిరుతల రామాయణం ప్రదర్శన ప్రారంభం

**మానవ సంబంధాలను గుర్తు చేసేదే రామాయణం**
**మానవజాతికే అన్నదమ్ములంటే రామలక్ష్మణులు**
**పండగ వాతావరణంలో జ్యోతి ప్రజ్వలన**
**సాంప్రదాయ పద్ధతిలో**
**పుస్తేమట్టెలు అందజేసిన జనకుడు**
**జై శ్రీ రామ్ నామస్మరణతో**
**మారుమోగిన జగ్గయ్యపల్లి**







జమ్మికుంట, ఏప్రిల్5( ప్రజా జ్యోతి): మానవ సంబంధాలను గుర్తు చేసేదే చిరుతల రామాయణమని జమ్మికుంట ము న్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు.బుధవా రం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో శ్రీ చిరుతల రామాయణ నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జమ్మి కుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు, జగ్గయ్యపల్లి మాజీ సర్పంచ్ వంశీధర్ రావు,రామాయణ కళా గురువు కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల సమైక్య ఉపాధ్యక్షుడు బోళ్ళ కొమురయ్య,శంకరపట్నం మండల అధ్యక్షుడు పడాల సత్య నారాయణ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి చిరుతల రామాయణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం గా తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రామాయణం మనుషుల సంబంధాలను పూర్తిగా వివరిస్తుందని,5 రోజుల పాటు జరిగే ఈ చిరుతల రామాయణం చూసిన ప్రతి ఒక్కరు అన్నదమ్ముల అనుబంధాన్ని,తండ్రి కొడుకుల మమకారాన్ని భార్యాభర్తల అనుబంధాన్ని గుర్తు చేస్తాయని, అలాంటి బంధాలను అర్థం చేసుకొని జీవితంలో అందరూ కలిసి మెలిసి ఉండలని హితవు పలికారు.భర్త మాట జవదాటని సీతాదేవి స్త్రీలకు ఆదర్శమని.జానెడు భూమి కోసం అన్నదమ్ములు కొట్టుకునే ఈ రోజుల్లో రామ–లక్ష్మణుల అనుభందం మానవజాతికే దర్శమన్నారు.రామలక్ష్మణులు తండ్రి మాటలు జవదాటరని,నేటి కాలంలో యువకులు తండ్రి ముందే సిగరేట్,మందు తాగుతున్నారని, మొబైల్స్‌తో పూర్తి గా యువత చెడిపోయిందన్నారు.ఈ చిరుతల రామాయణా న్ని పూర్తిగా వీక్షించిన తర్వాత కొంతమంది మారిన కూడా సమాజం బాగుపడుతుందని సూచించారు.అనంతరం జగ్గయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంశీధర్ రావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ వారికి ఉన్న బిజీ లైఫ్ లో కూడా తమ పనులను పక్కన పెట్టి ఒక నెలరోజులపాటు చిరుతల రామాయణం నేర్చుకొని గ్రామ ప్రజలు సుమారు 30 మంది రామాయణాన్ని నేర్చుకొని అద్భుతంగా ప్రదర్శిస్తున్నందుకు చిరుతల రామా యణ భక్తులను అభినందించారు.గురువులు మాట్లాడుతూ సమాజంలో నేటి కాలంలో అంతరించిపోతున్న మానవ సంబంధాలు వాటి మనుగడ పట్ల ఆధునిక ఈ టెలిఫోన్ యుగానికి ఎలా నడుచుకోవాలో,అలనాడు రాముడు నడిచిన బాటలో అందరూ నడిచే విధంగా రామాయణం ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ప్రపంచంలో రాముడు చూపిన బాటలో నడిస్తే అందరూ సన్మార్గంలో ముందుకు వెళ్తారని అన్నారు.శ్రీ చిరుతల రామాయణ నాటక ప్రదర్శనలో మొదటి రోజు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని బుధవారం రోజు నిర్వహించారు.గ్రామంలోని 30మంది వరకు వివిధ పాత్రల్లో వేశాధరణ చేసి నాటిక ప్రదర్శనను కళ్లకు కట్టినట్టు పద్యాలు పలుకుతూ ప్రదర్శించారు.గురువారం సీతమ్మ అపహరణ శుక్రవారం వాలిసుగ్రీవుల వద,శని వారం రావణబ్రహ్మ వద ఆదివారం ఉదయం సీతారామల పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం ప్రదర్శన ఉంటుందని జగ్గయ్యపల్లి శ్రీ చిరుతల రామాయణ భక్తులు తెలిపారు.నాటిక ప్రదర్శన చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 500మందికి పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సమైక్య శాఖల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,జిల్లా నాయకులు,వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రామాయణ కళాకారులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పెద్దెల్లి ప్రకాష్ నియామకం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి) : రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ గా టిపిసిసి సెక్రటరీగా పెద్దల్లి ప్రకాష్ ను, నియమించినట్లు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు , కాగా తన నియామకానికి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు లకు ప్రకాష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ మేరకు బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి పిల్లలకు అసెస్మెంట్ కార్డులు అందజేత



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం ఆన్యువల్ డే గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలలో శారీరక మానసిక మేదో వికాసం బడికి సంసిద్ధత సామాజిక భాషాభివృద్ధిపై పిల్లలు చేసినటువంటి కృత్యాల ఆధారంగా వాళ్లకు స్టార్లు కేటాయిం చి అసెస్మెంట్ కార్డులను ఐసీడీఎస్ సూపర్ వైజర్ ప్రతిభ అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాలకు 3 నుండి 6 సంవత్సరాల పిల్లలందరూ హాజరయ్యేలా చూడాలని, ప్రైవేట్ స్కూల్ కన్నా నాణ్యమైన విద్యను అంగన్వాడి కేంద్రాలలో అందించడం జరుగుతుందని, ఆట పాటలతో కూడిన విద్యతో పాటు పిల్లలకు ఆట పాట సంభాషణ సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానం మంచి అలవాట్లతో పాటు అన్ని రకాల విద్యను అందించి పిల్లల యొక్క అభివృద్ధిలను గుర్తించడం జరుగుతుందని సూపర్ వైజర్ ప్రతిభ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఇందిరా, ప్రమీల, రాజ కళ, రమాదేవి, మంజుల, రాధ, భాగ్యలక్ష్మి , పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడి స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## యు.పి.ఎస్.సి. - సి.ఎస్.ఏ.టి. 2025 పరీక్ష కోసం మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

**మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్**
**ఏప్రిల్ 12 లోపు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి**
**ఏప్రిల్ 28న మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ**

పెద్దపల్లి, ఏప్రిల్ –04: తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ ద్వారా యు.పి.ఎస్.సి. – సి.ఎస్.ఏ.టి. 2025 పరీక్ష కోసం 2024–25 విద్యాసంవత్సరంలో 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ను అందించనున్నట్లు, అర్హులైన మైనార్టీ అభ్యర్థులు ఏప్రిల్ 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్డ్ కేటగిరీలలో వికలాంగులకు 3 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, యుపిఎస్సి (సిఎస్ఏటి –2025) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థులు ఆన్‌లైన్ www.tmreistelangana. cgg.gov.in అనే వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 12 లోగా దరఖాస్తులు చేయాలని, స్క్రీనింగ్ టెస్ట్ ఏప్రిల్ 28న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించబడు తుందని, అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 040–23236112 లో పని రోజుల్లో సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

ఇల్లంతకుంట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి) మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో గురువారం రోజున ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పార్లమెంటరీ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్లా శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి చికిత్స అందించాలని ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు ఈసిజి, సీఆర్ బీఎస్, టూడిఈకో పరీక్షలు ఉచితంగా చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. మీ ఆరోగ్య శిబిరంలో 633 మంది పాల్గొన్నారు. ఇందులో 192 మందికి పలురకాల వైద్య పరీక్షలు ఆరోగ్య రథం ద్వారా అందించడం జరిగింది. 53 మందిని తదుపరి వైద్య పరీక్షల కొరకు ప్రతి మా ఆస్పత్రికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోయినపల్లి మాధవి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఐదు శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి) : ఇంటి పన్ను చెల్లింపుదారులకు ఇంటి పన్నుపై ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు ఐదు శాతం రాయితీని ఇస్తున్న సందర్భంగా పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెలాఖరు వరకు ఇస్తున్న 5% రీబెట్ ను మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలు చెల్లించిసద్వినియోగంచేసుకోవాలని కోరారు.ప్రతి సంవత్సరము లాగా ఈ సంవత్సరం 2024 –2025 సంవత్సరం ఈ నెలలో 30 తారీఖు వరకు ఇంటి పన్ను చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 5% రిబేట్ {రాయితీ} నిసద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ నెల ఆఖరి వరకు ఇంటి పన్ను చెల్లించి మున్సిపల్ అధికారులకుసహకరించాలనికోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్

జమ్మికుంట,ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి): హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని మరిగిద్దే అరుణ – తిరుపతి దంపతుల కుమార్తె శ్రావణి వివాహానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరై శ్రావణి –రాజు దంపతులను ఆశీర్వదించారు....అనంతరం నియోజకవర్గంలోని పలువివహాలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు..వొడితల ప్రణవ్ వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నవోదయ సిట్ సాధించిన కార్తీక్ ను సన్మానించిన జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికీ చెందిన కుమ్మరిపెల్లి కార్తిక్ అనే విద్యారి న్యూ విజన్ పాఠశాల లో 5వ తరగతి చదువుతూ అదే పాఠశాలలో నవోదయ కోచింగ్ తీసుకుని నవోదయ పరీక్ష రాసి సీటు సాదిచటం పట్ల అభినందిస్తు గురువారం కోరుట్ల నియెజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు వేములకుర్తి లో కార్తిక్ ను శాలువాతో ఘనంగా సన్మానించిఅభినందించారు. న్యువిజన్ స్కూల్ యాజమాన్యం ను అభినందించారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సేవధళ్ అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి,నాయకులు సున్నం సత్యం,తలరి అనంద్,గడ్డం శంకర్ రెడ్డి,గుమ్మల రమేష్, తరి రామనుజం,పాఠశాల కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి, బర్మ నాగేష్,గోడిసెల వెంకటేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బర్దీపూర్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మోహన్ యోగీ



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 04 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం బర్ధీపూర్ గ్రామంలో బుధవారం రాత్రి బర్దిపూర్ ముస్లిం లకు భోలేనాథ్ కర్బల సేవ సమితి అధ్యక్షుడు మోహన్ యోగి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ను ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఒక టేనని కులమతబేధాలు లేని సమాజం నిర్మించడమే నా లక్ష్యం అన్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని అందరూ నా అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు కనూక వారికోసం ఎలవేళల తోడు ఉంటాననన్నారు.మంచిలో ముందుండి అన్నిట్లో నా వంతు సహకారంగా ఉంటాననన్నారు. అనంతరం విందులో పాల్గోవడం జరిగింది. విందులో ముస్లిం సోదరులు గ్రామ నవ యువకులు, గ్రామ మాజీ సర్పంచ్ సంగం సాగర్, ముత్యాల మల్లేష్, భీంకర్, గంగాధర్, రమణారెడ్డి, తిపిరి అశోక్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో ఘనంగా పోచమ్మ బోనాలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి) ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిపే పోచమ్మ బోనాలను గురువారం అంబేద్కర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో. ఇంటికో బోనంతో బైండ్ల పూజారుల డప్పు చప్పుళ్ల మధ్య ఆటపాటలతో మహిళలు పెద్ద ఎత్తున పోచమ్మ దేవాలయానికి చేరుకుని. గ్రామ ప్రజలందరు సుఖశాంతులతో వర్ధిల్లాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ పెద్దలు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు



## కరీంనగర్ ను స్మార్ట్ సిటీ చేశాను తిరుమల తిరుపతి దేవస్థానం తెచ్చాను

### బండి సంజయ్ ఐదేళ్లలో చేసిందేమీ లేదు
### కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
### బీఆర్ఎస్ నాయకులు, ప్రజలతో సమావేశం





కరీంనగర్, ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి): అభివృద్ధి చేసేవాడిని, ప్రజా సమస్యలపై గళమెత్తే వాడిని నేనేనని, ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో ఏం చేయలేదని, బండి సంజయ్ కి ఎంపీ పదవి ఏమైనా పునరావాస కేంద్రమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై కరీంనగర్ లో మళ్లీ కుమ్మక్కు కాబోతున్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైతే మళ్లీ ఎంపీ పదవి ఏమైనా బండి సంజయ్ కి పునరావాస కేంద్రమా అని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజలకు ఏం చేశామన్నదే ముఖ్యమని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ 59 వ డివిజన్ కార్పొరేటర్ గందే మాధవి-మహేష్ నివాసంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేయర్ సునీల్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ మూడు లక్షల జనాభా ఉన్న కరీంనగర్ ను స్మార్ట్ సిటీ చేసి వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ లో 50 కోట్ల వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. కరీంనగర్ ఎంపీగా ఐదేళ్లలో బండి సంజయ్ బడి తేలేదని, గుడి తేలేదని అన్నారు. కరీంనగర్ కు మంజూరైన ట్రిబుల్ ఐటీ బండి సంజయ్ అసమర్థత కారణంగా ఇతర రాష్ట్రాలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం తరలించిందన్నారు. ఐదేళ్లలో ఊరు ముఖం చూడని బండి సంజయ్ కి ఇప్పుడు ప్రజలు గుర్తుకు వస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బండి సంజయ్ తెచ్చినట్లు ప్రగల్భాలు పలకడం భావ్యం కాదన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎంపీ అభ్యర్థి ని ప్రకటించలేదని, బీజేపీ, కాంగ్రెస్ మళ్ళీ ఒక్కటవుతున్నాయని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ లు ఈసారి ఎన్ని కుట్రలు చేసిన కూడా కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గా నేను ఘనవిజయం సాధిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందే మాధవి,మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య
### మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలి
### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన సహాయ రిటర్నింగ్ అధికారి





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -04: పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పెద్దపల్లి శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య అన్నారు. గురువారం పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ, మే13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, సి.ఆర్.సి తప్పినిసరిగ్గా చేయాలని, పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలించి, ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలు చూసుకుని, రిజిస్టర్ లో పేరు నమోదు చేయాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ కుమార్, పాఠశాల అకాడమిక్ అధికారి పి.ఎం. షేక్, రెవెన్యూ అధికారులు, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ-పాస్ యంత్రాల ద్వారా ఎరువులు విక్రయించాలి



కొడిమ్యాల,ఏప్రిల్ 04,(ప్రజా జ్యోతి):వ్యవసాయ ఇన్ పుట్ డీలర్లు ఈ-మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించి స్టాక్ నిల్వలో పారదర్శకత పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాణి డీలర్లను ఆదేశించారు.గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోన రైతువేదిక భవన్ లో ఫర్టిలైజర్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ డీలర్లు ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు అమ్మాలన్నారు.విత్తన,ఎరువుల మందుల స్టాక్ రిజిస్ట్రర్లు వాటికి సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా మెయింటైన్ చేస్తూ,నిబంధనలకు అనుగుణంగా అమ్మకాలు జరపాలని సూచించారు.అనంతరం రామకిష్టాపూర్ గ్రామంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి,ఏఈఓ మంజుల,రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 4 ( ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని తారకరామ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం ప్రీ స్కూల్ ఇస్సిసిఈ అన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ కార్యక్రమాలకు హాజరు అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్ల కంటే మంచి విద్యను అందించేందుకు అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లలకు సిల్వర్స్ బుక్, డిపార్ట్మెంట్ సిబ్బందిని అందించడం జరిగిందని అన్నారు. మూడు సంవత్సరాల పిల్లలకు ఎల్కేజీ బుక్స్, నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లలకు యూకేజీ బుక్స్ అంగన్వాడి కేంద్రాల్లో ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మూడు నుండి నాలుగు సంవత్సరాల పిల్లలకు ప్రతి సంవత్సరం జూలై, డిసెంబర్, ఏప్రిల్ నెలలలో శారీరక వికాసం, భాష నేర్చుకునే విధానంపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వనిత, రజిత, వసంత, ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.





## దళారుల చేత మోసపోకుండా ఉండేందుకే వరి కొనుగోలు కేంద్రాలు

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 4 రైతులు ఆరుగాలం కట్టించిన పంట దళారుల చేత మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందనిరైతులువరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జహీర్ భాష రైతులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు గంగారం లక్ష్మీపురం రాయపేట తదితర గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం రోజున ప్రారంభించారుఈ కార్యక్రమంలో సీఈవో కొల్లేటి శ్రీనివాస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## LOC అందజేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : హుజురాబాద్ పట్టణం బోర్నపల్లి కి చెందిన దాసరి సురేందర్ కుమారుడు శరత్ చంద్ర వైద్య చికిత్స సహాయా నిమిత్తం రూ.80,000/- ఏనబై వేల రూపాయలు LOC ని అందజేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

## పెద్దమ్మ తల్లి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

# బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**యువత ఓటు వేయడం మర్చిపోవద్దు..**
**కలెక్టర్ పమేలా సత్పతి**
**స్వీప్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన 2కే రన్**

కరీంనగర్, ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి): అర్హులైన వారందరూ బాధ్యతగా పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం కరీంనగర్ స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2 కే రన్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై 2కే రన్ ను కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వాకర్సు, ఒలింపిక్ సంఘం ప్రతినిధులు, స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 2కే రన్ అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ నగర్ చౌరస్తా, కలెక్టరేట్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా సర్కస్ గ్రౌండ్ వరకు ఉత్సాహంగా సాగింది. రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేయడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొనాలని పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 30 వేల మంది యువత ఓటు హక్కును నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరంతా తప్పకుండా ఓటింగ్లో పాల్గొనాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ఈ నెల 15వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటు హక్కు లేని వారు ఉపయోగించు కోవాలని పేర్కొన్నారు. ఓటు హక్కు మార్పు లు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలంతా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటింగ్ లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సర్కస్ గ్రౌండ్లో ఓటు హక్కు వినియోగంపై అందరి తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, స్వీప్ నోడల్ అధికారి, మైనింగ్ శాఖ ఏడి రామాచారి, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మెప్మా పీడీ రవీందర్, ఆర్డీఓ కే మహేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నతానియల్, ఎన్ వై కే కోఆర్డినేటర్ వెంకట రాంబాబు, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ అనిల్ ప్రకాశ్, సంక్షేమ అధికారి సరస్వతి, ఒలింపిక్ సంఘం జిల్లా కార్యదర్శి జనార్దన్ రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత అంజనా రెడ్డి, మెప్మా డీఎంసీ శ్రీవాణి, టీఎంసీ అనిత, పలువురు అధికారులు, విద్యార్థులు, వాకర్స్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.






# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్**
**వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్**
**ఆకస్మిక తనిఖీ**





వేములవాడ, ఎప్రిల్ 4, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ని గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి, పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకొని నేరాల నియాత్రణకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు ,సిబ్బంది విధులు నిర్వహించాలని, బ్లూకోట్స్ ,పెట్రో కార్ సిబ్బంది 24 గంటల పాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరవలన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు,స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలన్నారు.గ్రామ పోలీస్ అధికారులు, సిబ్బంది తరచు గ్రామాలు,సమస్యాత్మక గ్రామాలను పర్యటిస్తూ లా అండ్ ఆర్డర్ సమస్యలు, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న వారిపై దృష్టిసారించాలన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జిల్లా , కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచరి, సిఐ శ్రీనివాస్,ఎస్ఐ మారుతి, సిబ్బంది ఉన్నారు.

# రంజాన్ పండుగకు ముస్లింలకు అన్ని ఏర్పాట్లు

**మున్సిపల్ కమీషనర్ అన్వేష్**
**ఈద్గా మైదానం పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**

వేములవాడ, ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని ఈద్గా మైదానాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈద్గా ఆవరణలో గల ఖబ్రాస్తాన్ లో మున్సిపల్ సిబ్బందితో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైదానంలో, ఖబ్రాస్తాన్ లో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అన్వేష్ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసేందుకు ఈద్గా మైదానంకు వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ పరంగా అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మసీద్ అధ్యక్షులు షేక్ ఇమామ్, ముస్లిం మత పెద్దలు షేక్ రియాజ్, సయ్యద్ అన్సర్, షేక్ ఇంతియాజ్, నాయకులు, షేక్ వాజిద్, ఇర్ఫాన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలి

**బహుజన స్టూడెంట్ ఫెడరేషన్**
**జిల్లా అధ్యక్షుడు సద్దాం**

సిరిసిల్ల, ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి): నేరెళ్ల ఘటన విచారణ పూర్తి అయిన తర్వాతే పోలీసు అధికారులకు ప్రమోషన్లు ఇవ్వాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సద్దాం, నేరెళ్ల బాధితులు డిమాండ్ చేశారు. గురువారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరెళ్ల బాధితులతో పాటు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సద్దాం మాట్లాడుతూ నేరెళ్ల ఘటన జరిగి 8 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ఇంకా విచారణ చేపట్టలేదని, దోషులను శిక్షించలేదని అన్నారు. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారని, కానీ ప్రస్తుతం బాధితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీస్ అధికారులకు ప్రమోషన్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నేరెళ్ల ఘటనపై పూర్తి విచారణ చేపట్టి, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నేరెళ్ల బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నేరెళ్ల బాధితులు కోల హరీష్, పెంట బానయ్య, పసుల ఈశ్వర్, బత్తుల మహేష్, చీకోటి శ్రీనివాస్, చప్యాల బాలరాజు, గంధం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

